క్లుప్తంగా

అమ్మవారి చీర వేలం

• రూ.72 వేలకు దక్కించుకున్న భక్తులు



చీరను అందజేస్తున్న నిర్వాహకులు

కుల్కచర్ల: దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమ, మంగళవారాలలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద అమ్మవారి ముక్కుపుడక, చీర వేలం వేయగా కుల్కచర్ల గ్రామానికి చెందిన నీరటి భాగ్యమ్మఅంజనేయులు, నీరటి సంజీవ్‌లు రూ.72వేలకు ముక్కుపుడక, చీరలను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

నిర్మానుష్యంగా రోడ్లు



బోసిపోయిన ప్రధాన రోడ్డు

అనంతగిరి: దసరా పండుగకు ప్రజలంతా సొంత స్వగ్రామాలకు వెళ్లారు. దీంతో వికారాబాద్ పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ బోసిపోయింది. ఎక్కడ చూసినా జనాలు లేక ప్రశాంతం వాతావరణ కనిపించింది.

పండుగ పూటా ప్రచారమే!



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట: ప్రజలందరూ ఏడాదికోసారి జరుపుకొనే పండుగ ఆనందంలో ఉంటే ఎన్నికల ఆతృత ఉన్న పార్టీల నాయకులు పండుగ పూట కూడా ప్రచారం సాగించారు. మంగళవారం మండల పరిధిలోని దుప్‌చర్ల, తండాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటేయాలని అభ్యర్థించారు. అనంతరం ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయం మూసివేత

అనంతగిరి: ఈనెల 28న (శనివారం) రాత్రి చంద్రగ్రహణం సందర్భంగా అనంతగిరిగుట్ట శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయాన్ని మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఆదివారం ఉ. 9గంటల వరకు మూసివేయడం జరుగుతోందని ఆలయ ఈఓ నరేందర్, ట్రస్టీ పద్మనాభం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయం శుద్ధి అనంతరం ఉదయం 11గంటల నుంచి పునర్దర్శనం కల్పిస్తామని చెప్పారు. కావునా భక్తులు సహకరించాలని కోరారు.

రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు



రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రసాద్‌కుమార్

అనంతగిరి: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంగళవారం కొడంగల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కొడంగల్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నిరుద్యోగ జేఏసీ నాయకులు

కొడంగల్ రూరల్ : ఈ నెల 28వ తేదీన కొడంగల్ పట్టణంలో నిర్వహించనున్న నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయాలని నిరుద్యోగ జేఏసీ నాయకులు భీమరాజు, దేవిదాస్, రాథోడ్, నరేష్, తరిక్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. నిరుద్యోగులను రాజకీయ నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని అన్నారు. గడిచిన 10ఏళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచిందని ఆరోపించారు. గ్రూప్ 1 లీకేజ్ 2సార్లు, గ్రూపు టు వాయిదా, గ్రూపు త్రీ ఆనవాలు లేకుండా పోయిందని వాపోయాయారు. 28న మధ్యాహ్నం 2గంటల నుంచి ప్రారంభమయ్యే నిరుద్యోగ ర్యాలీలో స్వచ్ఛందంగా నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



బొంరాస్‌పేట: బతుకమ్మలతో మహిళలు



అనంతగిరి, వికారాబాద్ అర్బన్: స్వామివారి అశ్వవాహన సేవలో ఎమ్మెల్యే



తాండూరు రూరల్: అల్లాపూర్‌లో దసరా ఉత్సవాలు జరుపుకుంటున్న గ్రామస్తులు



ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్‌సీగౌడ్



పరిగి: శమి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్



జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న దేశ్‌ముఖ్ కుటుంబ సభ్యులు

సకల శుభాల విజయదశమి

దసరా ఉత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న, పెద్ద, మహిళలు నూతన వస్త్రాలు ధరించి ర్యాలీగా శమీ పూజ చేయడానికి ప్రజలందరు జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. అక్కడ పాల పిట్టను చూసి జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. జమ్మిచెట్టు ఆకులు ఇస్తూ ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఐక్యత చాటారు. బతుకమ్మల ఆటపాటలు, కోలాటలతో మహిళలు సందడి చేశారు. అనంతరం రావణ దహన కార్యక్రమం నిర్వహించారు.



దోమ : శమీ వృక్షానికి పూజలు చేస్తున్న నాయకులు



ధారూరు: జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న ప్రజలు



పెద్దేముల్: జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న ప్రజలు



పూడూరు: ఎన్కేపల్లిలో పూజలు చేస్తున్న ప్రజలు



పూడూరు: ఉత్సవాల్లో డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి



యాచారంలో జమ్మి చెట్టుకు పూజలు గ్రామస్తులు



రావణదహనంలో పాల్గొన్న ఎమ్మెల్యే, బీసీ కమీషన్ సభ్యుడు

చేరికలతో నాయకులు బిజీబిజీ

అనంతగిరి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ వికారాబాద్‌లో ఆయా పార్టీల్లో చేరికలు జోరందుకున్నాయి. నిత్యం గ్రామాల్లో, మున్సిపల్‌లోని పలు వార్డుల్లోని నాయకులు అధికార ప్రతిపక్ష పార్టీల్లో చేరుతున్నారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి, రాజీవ్‌గృహకల్పకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

వికారాబాద్ మండలం కొటాలగూడకు చెందిన బీజేపీ నాయకులు యాదగిరి, మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లికి చెందిన పలువురు బీజేపీ , కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువాలు వేసి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ అనంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

కాంగ్రెస్‌లోకి బీఆర్‌ఎస్ నేత

తాండూరు రూరల్: అధికార బీఆర్‌ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మండలంలోని కోటబాసుపల్లికి చెందిన గుర్రంపల్లి రాందాస్ గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. పదేళ్లుగా బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. సోమవారం డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ నేత మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే తనను అవమానించడంతో పార్టీకి రాజీనామా చేసినట్లు రాందాస్ వెల్లడించారు. మనోహర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో డాక్టర్ సంపత్‌కుమార్, వడ్డె శ్రీనివాస్, మిట్టబాసుపల్లి మల్లప్ప ఉన్నారు.



మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రాందాస్

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ధారూరు: మండలంలోని అంపల్లి, గురుదోట్ల, పీసీ ఎంతండా, నర్సాపూర్, గడ్డమీది గంగారం, గట్టెపల్లి, నాగసముందర్ గ్రామాల్లోని 400 మంది బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పట్లోళ్ల రాములు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ బాబాఖాన్, ముజాఫర్, అనంతయ్య, రాఘవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల మనిషి సీఎం కేసీఆర్

పరిగి: ప్రజలు బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని, గెలిచేది బీఆర్‌ఎస్ పార్టీయేనని మహిళా నాయకురాలు, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి కొప్పుల ప్రతిమరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో మాటామంతి కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించామన్నారు. పరిగి పట్టణ అభివృద్ధి ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారన్నారు. గతంలో పట్టణం ఎలా ఉండేది ప్రస్తుతం ఎలా ఉందో ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రతి ఒక్కరు బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.



మహిళలలో మాట్లాడుతున్న ప్రతిమరెడ్డి

అశ్వవాహనంపై శ్రీవారు

కొడంగల్ : పద్మావతీ సమేత శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారు దసరా పండుగ సందర్భంగా అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. కలియుగాంతంలో శ్రీనివాసుడు అశ్వవాహనంపై వచ్చి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తాడని చాటి చెప్పడమే ఈ వాహనం పరమార్థమని అర్చకులు తెలిపారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవేరుల సమేత మలయప్పస్వామి అశ్వవాహనంపై పారువేటకు బయలుదేరి బస్టాండ్ సమీపంలోని శాంతినగర్ కాలనీలో భక్తులతో పూజలు అందుకున్నారు. ఆలయ ఆవరణలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు.



కొడంగల్ : అశ్వ వాహనంపై విహరిస్తున్న స్వామి

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

• అధికారుల తీరుపై ప్రతిపక్ష నేతల మండిపాటు

దోమ: రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ అధికారికంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన విషయం విధితమే. దీంతో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మండల పరిధిలోని బడేంపల్లిలో బీఆర్‌ఎస్ పార్టీ జెండాలను అధికారులు తొలగించకపోవడంతో ప్రతిపక్షాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు అధికారులు బీఆర్‌ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీఆర్‌ఎస్ జెండాను అధికారులు ఎందుకు తొలగించలేదని ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు గ్రామంలోని బీఆర్‌ఎస్ జెండాను తొలంగించి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బడేంపల్లిలో బీఆర్‌ఎస్ జెండా

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

కడ్తాల్: మండల కేంద్రంలోని ఎస్ఎల్ఆర్ గార్డెన్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. సమావేశానికి సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ ప్రచార కార్యాచరణ గురించి చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అనుబంధ సంఘాల కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

కుల్కచర్ల: విజయదశమి పురస్కరించుకుని కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. మందిపల్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీలను బీఆర్‌ఎస్ మండల నాయకులు మఠం రాజశేఖర్ ప్రారంభించారు. క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అదే విధంగా వీరాపూర్ గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు స్థానిక సర్పంచ్ జనార్దన్ రెడ్డితో కలిసి ఆ పార్టీ అధ్యక్షుడు మాసమ్మ ముదిరాజ్ బహుమతులను అందజేశారు. క్రీడాపోటీలతో అందరిలో సమైక్యభావాలు పెంపొందుతాయని పేర్కొన్నారు.



క్రీడాకారులతో కరచలనం చేస్తున్న రాజశేఖర్



అమ్మవారి శోభాయాత్ర



బొంరాస్‌పేట: దుర్గామాత ఊరేగింపులో నృత్యం చేస్తున్న యువత



అమ్మవారి ఊరేగింపులో మహిళల బతుకమ్మ ఆట

నమో దుర్గమాతా

నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన అమ్మవార్ల విగ్రహాలను మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా ఆట పాటలతో ఊరేగించారు. యువకులు నృత్యాలు, మహిళలు కోలాటాలతో సందడి చేశారు. శవన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని రోజుకో అవతారంలో అలంకరించిన చీరలను వేలం పాటలో పాడి భక్తులు దక్కించుకొన్నారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.



మోమిన్‌పేట: టేకులపల్లిలో డోలు, బాజాభజంత్రీలో భక్తులు



పెద్దేముల్: నిమజ్జనానికి తరలివెళ్తున్న అమ్మవారు

2 నుంచి తిరుమల నాథస్వామి ఉత్సవాలు

పూడూరు: మండలంలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో కొలువుదీరిన తిరుమల నాథస్వామి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు ప్రముఖుల ప్రసంగాలు, అఖండ భజనలు, బుర్రకథ కాలక్షేపం, తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు మండల పరిధిలోని ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

కొందుర్గు: బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని ముట్పూర్ సర్పంచ్ నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం ముట్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చుక్కమెట్టు గ్రామం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. చుక్కమెట్టు వాగుకు వంతెన నిర్మించి బీటీ రోడ్డు వేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాంరెడ్డి, నాయకులు సందీప్, యాదయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.